16 పేజీలు అణా: స్థాపితం 1930 R. No. M. 3152

# జమీన్ రైతు

—సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 11 | శుక్రవారము : నెల్లూరు : 18—10—40. | సంచిక 43

ఈ వారంలో—
1. నెల్లూరు మొద్దబ్బట్లు.
2. యుద్ధ డైరీ.
3. [illegible]
4. జమీందారీలలో [illegible]
5. [illegible]
7. వ్యాఖ్యలు.
8. కథ: [illegible]

# సత్యాగ్రహం—

## వినోబభావేగారిచే ప్రారంభం

### మహాత్మాగాంధీగారి ఆదేశం.

సత్యాగ్రహం ప్రారంభమైనది.

సేటు జమ్నాలాలుబజాజు, మహాదేవదేశాయి, మహిళాశ్రమవాసులగు 50 మంది స్త్రీలు హాజరయిన 300 మందిగల సభలో అక్టోబరు 17 వ తేదీ, వర్ధానుండి 5 మైళ్ళ దూరంలో వుండే పావునారు గ్రామంలో వినోబభావే యుద్ధవ్యతిరేకోపన్యాసం గావించినాడు. జోరువర్షం కురుస్తుండినది. వినోబభావేగారికి ఖాదీమాలలు వేయబడినవి.

భావేగారి ఉపన్యాస సారాంశం యిది, జాతీయప్రభుత్వం కాంగ్రెసుకోరితే, దాన్ని బ్రిటిషుప్రభుత్వం నిరాకరించింది. యుద్ధ వ్యతిరేక ఉపన్యాసం యివ్వడానికి స్వాతంత్ర్యం లేదు. స్వేచ్ఛగా గాక, బలవంతంగా ఇండియా యుద్ధములో దించబడినది. ఈకారణాలవల్ల యుద్ధానికి వ్యతిరేకమైన ఆందోళన చేయవలసి వచ్చింది... యుద్ధానికి సహాయం చేసేవారికి చేనద్దురాను. చేయవద్దనిమాత్రం చెబుతాను. యుద్ధానికి సహాయం చేయకుండావుంటేనే చాలదు. నిర్మాణ కార్యక్రమాన్నికూడా కొనసాగించవలెను.

★

మహాత్ముడు అరెస్టు కాదలచుకోలేదు. స్వయంగా సత్యాగ్రహం చేయడు. ఆయన ఆజ్ఞలేనిదే ఎవ్వరూ సత్యాగ్రహంచేయకూడదు. ప్రభుత్వపు చర్యమీద ఈవుద్యమ భవిష్యత్తు చాలా వరకు ఆధారపడి వుంటుంది.

భవిష్యత్తులో మనకందరికీ గొప్ప పరీక్షాసమయం రానున్నది. దాన్ని ఎదుర్కోడానికి అందరమూ సిద్ధంగా వుండవలెనని పండిత జవహరులాలు నెహ్రూ అలహాబాదునుండి అక్టోబరు నే 16 దీన ప్రకటించినాడు.

★

సత్యాగ్రహానికి రెండవ అభ్యర్థి నెహ్రూపండితుడే యని తెలుస్తున్నది.

★

గాంధీజీ ఆదేశానుసారం ఔరంగాబాదులో అక్టోబరు నే 16 దీన సత్యాగ్రహం గావించిన అన్నాసాహెబ్ దేశపాండే, దేవరాంజీ చేహాణ్, మోతీలాలుమంత్రి, కచోరీగార్లు, హైదరాబాదు రక్షణ చట్టంక్రింద అరెస్టుచేయబడినారు.

## జయప్రకాశ్‌ను వదిలిపెట్టరా!

ఇదివరకువిధించినశిక్ష అనుభవించిన తర్వాత, మళ్ళీ, జయప్రకాశ్‌నారాయణగారిని ఇండియారక్షణ చట్టంక్రింద అరెస్టుచేస్తారని వింటున్నాను. ఇది చాలాఘోరం. ఇటువంటి నిర్బంధాలు ఇండియాలో మామూ[illegible]. "ఐరేపిక [illegible] ల్ల స్పష్టంగాబోధపడుతున్నది. ఇండియాలో బ్రిటిషుగవర్నమెంటు ఎట్లాప్రవర్తించేదీఅని నెహ్రూపండితుడు ప్రకటిస్తున్నాడు.

## తాపీ మోహనరావుకు శిక్ష

తాపీ మోహనరావుగారికి అక్టోబరు 17 వ తేదీన కోర్టు లేచేవరకు శిక్ష, 50 రూపాయల జరిమానా విధింపబడినది. కమ్యూనిష్టు కరపత్రాలు కలిగివున్నాడనే నేరంమీద మోహనరావుగారు అరెస్టు కాబడినారు.

—

## భగవాన్లు కేసు

జమీన్ రైతు మద్రాసు బ్రాంచి మేనేజరు డి. మార్యభగవాన్లుగారికేసు డిఫెన్సు విచారణకు ఈనెల 28 తేదీ వాయిదా వేయబడింది.

—

## బొంబాయిలో తుపాను

బొంబాయి కోస్తాలో విపరీతమైన తుపాను వీచింది. వార్సోజయను పడవ ఒకటి మునిగిపోయినది. గంటకు 75 మైళ్ళ వినురుతో గాలికొట్టినది. 300 చేపలుపట్టే ఓడలు నష్టమైనవి. బొంబాయి కోస్తానుండి స్టీమర్లుపోవడంలేదు. అక్కడికివచ్చే స్టీమర్లను జాగ్రత్తగా లైటుహౌసునుండి పరీక్షిస్తున్నారు.

—

# వెంకటగిరి ఎస్టేటును లీగల్ అడ్వైజరు రైతుల మీదకు ఉసికొల్పుతున్నాడు—

ఈజాబును వేదాంతాచారిగారు ఎస్టేటు దివాన్ పేష్కారుకు వ్రాసినారు. ఇది జమీన్‌రైతు సంఘానికి పట్టుకొమ్మగా ఉన్న బద్దెపూడి వెంకట నారాయణరెడ్డిగారు, వారి గ్రూప్ మీద దండెత్తుటకు పూనించడం కాదా?

—

Nellore.
10—1—36

**My Dear Mr. Ramaswmi Iyer,**
***(Dewan Peshkar)***

The bearer has an agelong grievance regarding non receipt of salary Will you please look into his matters and see if any thing can be done?

He also says that sufficient steps are not being taken to realise the dues from the Baddepudi group. He has some suggestions to make. Please give them your consideration.

Yours Sincerely,
**(Sd) V. Vedantachari.**

నెల్లూరు,
10—1—36.

ప్రియమైన రామస్వామయ్యరుగారూ:
(దివాన్ పేష్కార్)

ఈ చీటిని తెచ్చువారు చాలకాలంనుండీ జీతము జెందలేదని మొరబెట్టుచున్నారు. దయచేసి వీరి విషయము ఆలోచించి ఏమిచేయవలెనో చేసేది.

బద్దెపూడి గ్రూప్ బాకీలవసూలు విషయమైకూడా ఏమీా తగుచర్య బుచ్చుకో లేదని ఇతడనుచున్నాడు. ఇతడు కొన్నిసలహాలిచ్చును. అవి మీరు ఆలోచించగోరెదను.

(సం) వి. వేదాంతాచారి,
(ఎస్టేటు లీగల్ అడ్వయిజరు)

వెంకటనారాయణరెడ్డిగారి కోటపోలూరులో ఒకపార్టీని ఎస్టేటు సృష్టించింది. ఈ జాబులో ఉద్దేశించినవ్యక్తి ఆపార్టీలీడరుగానే ఉంటాడు. జాబువ్రాసింది దివాన్ పేష్కారుకు. వీరికే అప్పటి జిల్లాబోర్డు ఎన్నికలలో రెడ్డిగారికి పోటీగానిల్చి తీవ్రప్రచారాలు సాగించినది. ఆకారణంలో రామస్వామయ్యరుకు స్వయంగా స్పర్ధ ఉంది. అందువల్లనే ఆతన్ని రెచ్చగొట్టడానికి యీపుత్తరం వ్రాసినాడు.

ఈ పుత్తరం వ్రాసినతర్వాతనే ఈ బద్దెపూడి గ్రూపుమీద ఎన్నో క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు సృష్టింపబడినవి.

కావున దీనినిబట్టి వేదాంతాచారిగారు కేవలం లీగల్ అడ్వయిజరు - వకీలేకాదని, ఎస్టేటు అంతరంగిక పాలనాది విషయంలో వీరికి జోక్యం ఉందని తెలుస్తుంది.

వీరి జోక్యం తొలగించడానికి ఇదివరకే ఎంతో కృషిజరిగింది. ఈ విషయంలో జిల్లాజడ్జి ఎవ్ కలెక్టరు జిల్లాకలెక్టరుగార్లు జోక్యం బుచ్చుకొని వీరి సంబంధం ఎస్టేటుకు తొలగించి సమర్థులైన మంచి దివానును ఏర్పరచమని కోరుచున్నాము.

—జమీన్ రైతు.

—

# సూయజు కాల్వ

4

ఈ కాల్వ త్రవ్వడానికి మొదట ఇంగ్లండు చాలా అభ్యంతరం పెట్టింది. రైల్వే వేయాలని ఇంగ్లండు పట్టుదల. కాని కాల్వత్రవ్వాలని ఫ్రెంచివారి పట్టుదల. కాల్వవద్దని ఇంగ్లండు, రైల్వేవద్దని ఫ్రెంచిదేశం, ఈజిప్టుకు సలహా యిచ్చినవి. చివరకు ఫ్రెంచివారి పంతం నెగ్గినది. కాని ఇంగ్లండు దాని ఫలితం కులాసాగా అనుభవిస్తున్నది—

ప్రాచ్యదేశాలతో వ్యాపారం చేయడానికి ఈజిప్టుగుండా సులభమైన మార్గం, దగ్గరిమార్గం వున్నదని, మొదట ఫ్రెంచిదేశం, తర్వాత ఇంగ్లండు గ్రహించినవి.

ఈజిప్టు అప్పటికి ఇంగ్లండుయొక్క స్వాధీనంలోకి రాలేదు. ఫ్రెంచివారి పలుకుబడి అక్కడబాగా చలామణీ అవుతుండినది.

టర్కీ సుల్తానుకు లోబడి మహమ్మదాలీ ఈజిప్టులో వైస్రాయిగా పరిపాలిస్తూ వుండినాడు. అల్బేనియాలో సేనానాయకుడుగా వుండి, స్వయం శక్తివల్ల ఈజిప్టుకు వైస్రాయిగాగలిగినాడు. టర్కీ సుల్తానుకు నామమాత్రంగానే లోబడియుండినాడు. ఈ మహమ్మదాలీ ఫ్రెంచివారియందు విశ్వాసం గలిగివుండేవాడు.

అది 19వ శతాబ్దం. ప్రాశ్చాత్యప్రపంచంలో పారిశ్రామికాభివృద్ధి కలిగేరోజులవి. తూర్పుదేశాలకు పాశ్చాత్య ప్రపంచానికి ఈజిప్టు లంకెగా వుండగలదని, అది ఈజిప్టు భవిష్యత్తుకు చాలా ప్రాముఖ్యమైన విషయం అని మహమ్మదాలీ గ్రహించి, ఫ్రెంచి ఇంజనీయర్ల సహాయంతో, ఫ్రెంచిపారిశ్రామికుల సంపత్తి నుపయోగించి, ఈజిప్టుదేశాన్ని అభివృద్ధి పరచవలెనని మహమ్మదాలీ అనుకున్నాడు.

ఇంగ్లీషువారికది సరిపడలేదు. ప్రపంచంలో సామ్రాజ్యతృష్ణవల్ల. ఆ రోజుల్లో ఫ్రెంచివారు, ఇంగ్లీషువారు ఒండొరులతో పోట్లాడుకునే రోజులవి. ఫ్రెంచివారి చెప్పుచేతల్లో మహమ్మదాలీ వుండకుండా చేయవలెనని ఇంగ్లీషువారి పట్టుదల.

కాబట్టి ఫ్రెంచివారిచ్చినసలహాను, విరుద్ధమైన సలహాను ఇంగ్లీషువారు మహమ్మదాలీకిచ్చేవారు.

ఇంగ్లీషువారసలు కేపుఅగ్రాన్ని చుట్టి ఆఫ్రికా మీదుగా ఇండియాకు వచ్చేవారు. అంతకన్నా దగ్గరగా, మధ్యధరా సముద్రంగుండా ఈజిప్టువద్ద కాల్వత్రవ్వుకొని దాన్ని ఎర్రసముద్రానికి కలిపి త్వరగా ప్రయాణం సాగించవచ్చునని ఫ్రెంచివారు ఆలోచించారు. అట్లాచేస్తే బాగా వుంటుందని మహమ్మదాలీకి సలహా యిచ్చినారు.

ఫ్రెంచివారి స్కీము జయప్రదమైతే, వారి ప్రాబల్యం అత్యధికమైపోతుందని భయపడి, అది వల్లగాదని ఇంగ్లీషువారన్నారు.

రైల్వే కాల్వకన్నా లాభకరంగా వుంటుందని ఇంగ్లీషువారివాదన. కాల్వయే కావలెనని ఫ్రెంచివారి వాదన.

అందులో ఏదైతే మంచిదో, ఏమీ తోచక మహమ్మదాలీ మాట్లాడక వూరుకున్నాడు.

మొట్టమొదట 1829-30 లో లెఫ్టినెంటు తామస్ వెగార్ను ఈదోవను పరీక్షించినాడు. లండనునుండి బొంబాయికి 40½ రోజులలో ప్రయాణం చేసినాడు. అప్పటికి అది చాలా త్వరగా ముగించిన ప్రయాణాలలో లెక్క.

1837 లో ఆయన ఇట్లావ్రాశాడు:- నాఅభిప్రాయాలు కొందరికి విచిత్రంగా తోచవచ్చును. కాని 8 ఏండ్లక్రింద ఈజిప్టుకువెళ్లి తర్వాత కొన్ని వందల వేలమైళ్లు ప్రయాణం చేసినాను. ఇండియాకు ఈజిప్టుగుండానే రాజమార్గం ఏర్పడగలదు. అట్లా ఏర్పడేదాకా నేను విశ్రమించను.

అంతకుముందు 1835 లోనే బ్రిటిషు ప్రభుత్వానికి ఆయన ఒకలేఖ వ్రాసినాడు.

ఫిబ్రవరిలో ఫాల్మౌతులో బయలుదేరి, మాల్టాకుపోయి, అక్కడనుండి అలెగ్జాండ్రియాకువచ్చి, తర్వాత నేలమీద సూయజుకుపోయి అక్కడి నుంచి ఎర్రసముద్రంలోగుండా బొంబాయికి 70 రోజుల్లో, తపాలాస్టీమరు తీసుకుపోతానని వ్రాసినాడు. ఒక్కొక్కలేఖకు 5 షిల్లింగులు చార్జి విధించాడు. ప్రభుత్వం తపాలా స్టీమరు ఏర్పాటు పెట్టవలెనని అన్నాడు.

అప్పటికి బ్రిటిషు ప్రభుత్వానికి తపాలాస్టీమరు స్కీము బోధపడింది. అప్పుడు ప్రభుత్వమే దానికి స్వయంగా పూనుకున్నది. 1837 ఆగష్టులో పెనిన్సులారు ఓరియంటల్ కంపెనీతో కాంట్రాక్టు కుదుర్చుకున్నది. దాని ప్రకారం అలెగ్జాండ్రియా వరకు తపాలా తీసుకుపోయేది, అక్కడనుంచి కైరోగుండా, తర్వాత నేలమీద సూయజుదాకను, అక్కడనుంచి ఈస్టిండియా కంపెనీ నావలు తపాలా బొంబాయికి చేర్చేవి. ఈజిప్టువరకు ఈతపాలా ప్రయత్నమంతా లెఫ్టినెంటు తామస్ వెగార్ను ఆధ్వర్యముక్రింద నడిచిందనేది. అందువల్ల ఉత్తరాలు 'వెగార్ను అలెగ్జాండ్రియా' అని 'వెగార్ను సూయజు' అని కేరాఫ్ చిరునామా కలిగి వుండేవి.

తర్వాత డిలెస్సెప్సు నాయకత్వం క్రింద కాల్వ త్రవ్వడం పూర్తియైనపిదప, కాల్వకు ముందుభాగంలో లెఫ్టినెంటు తామస్ వెగార్ను యొక్క స్మారక శిలావిగ్రహం ప్రతిష్టించబడింది. దానిక్రింద ఇట్లా వ్రాసియున్నది:—

తూర్పు, పడమరలకు తపాలా రవాణా ప్రవేశపెట్టి, గొప్ప కృషిచేసి, సూయజుకాల్వ ప్రాశస్త్యకు ముఖ్యమైన ప్రచారము చేసినాడని చెప్పదగిన వెగార్ను సహోదయుడేయన.

—నరేశము–


అక్టోబరు
25-వ తేది




అన్ని కేంద్రములలో విడుదల

JEEVAN JYOTHI

జయా ఫిలిమ్సువారి
సాంఘిక చిత్రంలో

విడుదల కేంద్రములు

| | |
|---|---|
| శ్రీవినాయకసినిమా | నెల్లూరు |
| మారుతీసినిమా | బెజవాడ |
| సరస్వతీటాకీస్ | గుంటూరు |
| రామకృష్ణాటాకీస్ | ఏలూరు |
| జయాటాకీస్ | రాజమండ్రి |
| మెజస్టిక్ సినిమా | కాకినాడ |
| పూర్ణాథియేటర్ | విశాఖపట్నం |
| క్యాలెండర్ టాకీస్ | సికింద్రాబాదు |

మచిలీపట్నం
తెనాలి
బెంగుళూరు నగరములలో
విడుదల తేది నిరీక్షింపుడు




*For Particulars:*
JAYA FILMS Ltd., Mylapur, Madras

# నెల్లూరు ముచ్చట్లు:

—విమర్శకుడు—

ఈయూరుకేసు ఈనెల 2, 5, 8, 12, 15, 17 తేదులలో 39 మంది సాక్షులను విచారించినారు. విచారణ పూర్తి ఆయినది. పర్యవసానం ఎలా వుంటుందో?

★

సౌత్ స్టేషన్ ప్లాటుఫారం సన్నగాను, తగ్గగాను, ఉన్నందున 5 తేదీ సాయంత్రం కావలి పాసింజర్‌లో దిగిన టకవృద్దస్త్రీ పడి పక్క 10, 12 అడుగుల అగాథంలోకి దొర్లుకుపోయింది. రైల్వేఅధికారులు వెంటనే సరిచేయకపోతే చాల ప్రమాదాలు సంభవిస్తవి.

★

రిక్షావాండ్లకు, జట్కాలవారికి సంఘర్షణ దాక వచ్చింది. అధికార్లు ఉదాసీనం వహిస్తె చివరకు హిందూ మహమ్మదీయ కలహాలవరకూ రావచ్చు. వెంటనే తగుజాగ్రత తీసుకోవాలె.

★

విష్ణు రాజగోపాలరావుగారి కోర్టులో ఆత్మకూరు యూవారిుల కేసులో రుజావు గానందున ముద్దయిలను విడుదలచేస్తు వారి తిండి యిల్లుచేరడానికి బత్తాయిప్పించారట. రుజావుగాని కేసుల్లో ముద్దయిలకు బత్తాలిప్పించడం మేజస్ట్రీటు కోర్టుల్లో ఇదే ప్రథమం. ఇందుకు గౌరవ ఫస్టుకాసు మేజస్ట్రీటు రాజగోపాలరావుగారిని మేమభినందిస్తున్నాం.

★

ఏటికినీళ్లువచ్చినపుడు రైల్వేబ్రిడ్జీమీద రుసుం వసూలుచేసి ప్రయాణికులను నడవనిస్తున్నారు. మొన్నొకనాడు బ్రిడ్జీమీద మనుష్యులు నడుస్తుండగా ట్రెయిను వచ్చిందనీ, సడన్‌గా ఆపకుంటే ప్రమాదం జరిగుండేదని ఇంద్రగంటి చెప్పాడు.

ఈపద్ధతి ప్రమాదకరం గాబట్టి పోలీసులు జాగ్రత పుచ్చుకోవలె.

★

ఏటికి నీళ్లొచ్చిన ప్పుడు స్పెషలు రైళ్లు నడపవలసినట్లు మొన్న రైల్వే అడ్వయిజరీ బోర్డులో తీర్మానించారు. 17 తేదినుండి ఆలా రైళ్లు నడుస్తున్నవి. నెల్లూరు స్టేషన్ వారి జాగ్రతవుంటే ఇక బ్రిడ్జీమీద మనుషులు నడవాల్సిన ఆవసరముండదు.

★

మునిసిపల్ కౌన్సిలర్ ఆనం వెంకటరెడ్డిమీద కొట్టినాడని యూవాదివ్యక్తి చేసిన క్రిమినల్ కేసు విత్ డ్రా జేసినారట. కేసు చేసి ఆలోచించే దానికంటే ఆలోచించికేసుచేస్తేనే బాగుండేది కదా.

★

మున్సిపల్ కౌన్సిలరు పుచ్చకాయల రాఘవరెడ్డి, అతని తమ్ముడు తగువులాడుకొన్నారని పోలీసులుచేసిన న్యూసెన్సు కేసులో రాఘవరెడ్డికి వేసిన 5 రూపాయలు ఆపీలులో త్రోసివేసారట. కాని వార్తలు ప్రకటించారని న్యూస్ పేపర్ల వాండ్లమీద వ్యక్తులు కోపగించుకోవడం చదువుకొన్నవారికి సబబేనా?

★

తాయిబాబా నవరాత్రాల్లో అపూర్వన ఆమోఘంగా జరిగింది డాక్టర్ల కృషితో. వచ్చే చందాలిచ్చిన పెద్దలు కొందరు ఆలిగినారట తమకు మర్యాదలు చేక్కగా జరగలేదని

అక్కో!! దేవకార్యానికిగూడా అలకలా?

★

జిల్లాకలెక్టరు సత్యనాథన్ గారిని తూర్పుగోదావరికి మార్చారు. మనకు కరంతుల్లా I. C. S. గారు వస్తున్నారు. వీరు 1930 లో ఇక్కడ అసిస్టెంటు కలెక్టరుగా నున్నవారే. అప్పుడు మంచివారని ప్రతీతి.

★

అనాథశరణాలయంలో 21 మంది పిల్లలు తిండిలేక బాధపడుతున్నారు. ఆసకొవులకు పేట పేటలు, వీధివీధులు, ఊరుఊరులుతిప్పి, నాటకపుహాళ్లు సమర్పింపచేసిన పెద్దలకు ఈ గర్భదరిద్రుల కడుపుమంటలు కినబడడంలేదా? శరణాలయ సభ్యులు కృష్ణారావుపంతులు, అధ్యక్షులు విశ్వనాథరావుపంతులు ఇవ్వవలసిన నెల చందాలే మాసాలు మాసాలుగా బాకీవుంటే వాండ్లకు బువ్వ ఏలా జరుగుతుంది. పరాయితల్లి డాక్టరు మాథ్యూస్ సతి కున్నంత దయగూడా వీరికిలేదా? మొన్న తిక్కవరపు రామిరెడ్డిగారు వందరూపాయలు ఆప్పివ్వకపోతే వీరిగతి ఎట్లావుండేదో?

## నేటివార్తలు

### వినోబభావే అరెస్టు వదంతి.

వినోబభావే అరెస్టు ఆయినాడని బొంబాయిలో వదంతిగానున్నది. ప్రత్తివ్యాపారస్తులంతా మధ్యాహ్నం 1 గంటనుండి వ్యాపారము తాత్కాలికంగా నిల్పుదల చేసారని వార్త,

### ఇస్కపల్లి ఖూనీకేసు త్రోసివేశారు.

ఇస్కపల్లి ఖూనీ కేసులో నెల్లూరు జడ్జిగారిచే మరణశిక్ష విధింపబడిన, ఆదిశేషయ్య - రాఘవులు అను యిద్దరిని, అపీల్లో హైకోర్టువారు విడుదలచేసిరి.

### అక్షరతా ప్రచారం.

నెల్లూరుజిల్లా విద్యార్థి ఫెడరేషనువారి వయోజనవిద్య ప్రచార ప్రారంభోత్సవం నెల్లూరు కాలేజీ ఈస్టు హాలులో 22 తేది జరుగును. ప్రారంభోపన్యాసకులు: శ్రీ వంగల్లు కోదండరామిరెడ్డిగారు. అధ్యక్షులు: శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు.

### అసమ్మతి సభ.

దసరా వుత్సవలైసెన్సు నిరాకరణ అసమ్మతి సభ నెల్లూరుజిల్లా హిందూమహాసభ యాజమాన్యమున నెల్లూరులో పురమందిరమున 19 తేదీ సాయంకాలం జరుగును.

### ప్రకటన.

కావలి రుణముల రాజీబోర్డులో చిలకపాడు కాపురస్థుడు సిద్దంరెడ్డి బక్కయ్య (వెంకటరెడ్డి) రుణవిముక్తికై అర్జీ దాఖలు చేసినందుకు రుణదాతలైన రక్కరాజుపల్లె వట్టిగుంటపురుషోత్తం, పప్పునపల్లె చల్లా నారయ్య గార్లకు రాజీబోర్డువారు పంపిన నోటీసులు జారీకాలేదు గాన వీరికిగల ఆక్షేపణలను తే 23-10-40 ది కావలి రుణముల రాజీబోర్డులవారికి తెలుపుకోవలెను.

సిద్దంరెడ్డి బక్కయ్య,
(వెంకటరెడ్డి)
రుణస్థుడు.



## వితంతువివాహ ప్రచారం

---

### నెల్లూరులో వితంతుశరణాలయ స్థాపన.

---

ఆల్ ఇండియా విశ్వకర్మోద్ధారక సంఘము యొక్క అధ్యక్షులును మద్రాసు నివాసులునగు బ్రహ్మశ్రీ యస్. నారాయణాచార్యులు F. I. E. S, (లండన్) గారిట్లు తెలుపుచున్నారు.

నేను 1920 నుండి వితంతువివాహ సమస్యపై అనేక వ్యాసములు వందేమాతరం, సమదర్శిని, ఆంధ్రపత్రిక, జనవాణి మొదలగు పత్రికలద్వారా వ్రాసియుంటిని. స్మృతిపురాణ ఆధారములతో గవర్నమెంటు శాసనములను ప్రజలకు బోధించుచూ మీటింగులు పెట్టి ఆందోళన చేస్తూ అనేకచోట్ల ప్రచారంచేసి చేసి తుదకు నేనుకూడా స్వయంగా బాలవితంతువివాహం చేసుకొన్నతర్వాత యీ వితంతువివాహ సమస్య పూర్తిగా తొలగించుటకు కొన్నిస్థానములు తయారుచేస్తు తుదకు సికింద్రాబాదులో ఒకగొప్ప వితంతు శరణాలయము (దక్కని వితంతుశరణాలయం) అను పేర నొకదానిని స్థాపించితిని. రాయలసీమలో నొక శరణాలయం స్థాపించుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి గాక సర్కారుకుగాను నెల్లూరుపురమున నొక శరణాలయం స్థాపించుటకుగాను యిక్కడి ప్రయత్నమునకు స్థానిక నాయకులున్ను యీ ఉద్యమములో అభిలాషయున్నవారు మాత్రమే నాకు తగు సహాయమొనర్చి శరణాలయం విజయవంతముగా జరుపగలందులకు ప్రార్థిస్తు యున్నాను.

నేను యింతవరకు నాసొంత ద్రవ్యముతో 11 రాష్ట్రములు తిరిగి యీసమస్య విషయములు అంతరించుటకు మార్గములు వెదకితిని. నాసొంత ద్రవ్యంతో ఎన్నోవివాహాలు చేసినాను. యీనాడు అనాథలుగా వారికి వితంతులకు నాసొంతగా వివాహం ఉచితంగా చెయ్యడమగును. జాతిమతం భేదంలేక అందరికి తగుసహాయం చెయ్యడానికి సిద్ధం. ఉచితసలహాలు యిస్తాం. వివాహమాడగోరువారు అణా బిళ్లతో తమ ఫోటో పూర్తి వివరాలు రాసినవారికి ఆయాశాఖలలోనే వివాహములుచేస్తాం శరణాలయంలో 10 మందికి తక్కువలేక అనాద వితంతువులకు వివాహమగువరకు ఉచితభోజనం ఇచ్చివిద్య చెప్పబడును గాన ప్రతివారున్ను సంస్కారకర్తలున్ను యీ శరణాలయమునకు తోడ్పడి త్వరలో స్థాపించుటకు సహాయపడవలయునని ప్రార్థిస్తుయున్నాను. ఉత్తర ప్రత్యుత్తరములు అతి రహస్యముగా నుంచబడును.

—యస్. యన్. చార్యులు.

---

## జపానుకు ఆస్ట్రేలియావుల్లు

---

### నెలకు 15,000 బేలులు

---

జపాను ఆస్ట్రేలియానుండి 25 వేల బేల్సు జూలై కోటావుల్లును దిగుమతి అయ్యేట్టు జపాను ప్రభుత్వం ఏర్పాటు చేసుకొన్నది. మే నెలాఖరు వరకూ ప్రతి నెలా క్రమంగా కోటాలు జపానుకు దిగుమతి అవుతుండేవి. జూలై ఆఖరువరకూ జూన్ నెల కోటా తీసికోబడలేదు ఆస్ట్రేలియా కోటా పద్ధతులను నిరాకరించిందని టోకియో కింపయింటు. కాని జపాను ఈసంవత్సరం 300,000 బేల్సును తీసుకొనే ఏర్పాటు చేసేటందుకు కావలసినవారు ఆతురత పడుచున్నారు.

---

## నెల్లూరు యానాది హాస్టలు

---

### సెప్టెంబరునెల జమా ఖర్చులు.

---

జమలు:

| | |
|---|---|
| ప్రారంభ నిల్వ | 6- 6-3 |
| **విరాళములు:** | |
| దర్శి గురుస్వామి శెట్టి | 12- 0-0 |
| కేశవరాంలాలా | 2- 0-0 |
| రాయవరపు సుబ్బరావు | 4- 0-0 |
| రాచపూడి రామలింగం శెట్టి | 5- 0-0 |
| వట్టెం మీరాస్వామి అండు కో | 5- 0-0 |
| మారిదుగుల పెంచలయ్య | 5-0-0 |
| విప్పా రాజగోపాలరావు (రూము ధాన్యం) క్రయం | 4- 0-0 |
| డాక్టరు రాజగోపాలాచార్యులు | 5- 0-0 |
| వి. వి. ఫక్కురు- ఢిల్లీ | 22-5-0 |
| వనుమూరు సుబ్రహ్మణ్యం (45 శేర్ల బియ్యం) క్రయం | 6-10-0 |
| బచ్చు గురవయ్య శెట్టి | 5- 0-0 |
| ఆలపాటి రామమూర్తి కంపెనీ | 5- 0-0 |
| మొగిళ్లపల్లి పిచ్చయ్య | 6- 0-0 |
| కామమాని వీరబ్రహ్మయ్య శెట్టి | 40-0-0 |
| నోశెటి వెంకటకృష్ణయ్య, కటకం రాధాకృష్ణయ్య | 5- 0-0 |
| అధ్యాపకులు | 21- 2-0 |
| మొత్తం | 164-7-3 |

ఖర్చులు

| | |
|---|---|
| భోజనపదార్థములు | 68- 4-10 |
| వంటమనిషి జీతం | 4- 0-0 |
| వంటపాత్రలు, లోటాలు వగైరాలు | 5-12-3 |
| వంటయిల్లు కట్టడ వగైరా | 3- 7-6 |
| చాకలి | 1- 8-0 |
| స్టేషనరీ | 0-11-7 |
| అధ్యాపకులు వాపసు | 58-8-0 |
| యితర ఖర్చులు | 0-12-0 |
| నిల్వ | 20- 0-1 |
| మొత్తం | 164--7-3 |

నున్నేపల్లి హనుమంతరావు,
మేనేజరు.

---

## హరిజన నవరాత్రులు గాంధిజయంతి వుత్సవములు

---

జమలు

| | |
|---|---|
| చందాలు | 81- 0-5 |
| నాటకము | 19- 4-0 |
| ఆటల రుసుము | 7- 8-0 |
| హుండీలు | 18-51-9 |
| వారకులు | 0- 7-6 |
| మొత్తం | 127-3-8 |

ఖర్చులు

| | |
|---|---|
| నాటకము | 55-10-6 |
| ఉత్సవము | 31-11-0 |
| సభలు | 4- 1-3 |
| ప్రయాణములు | 13-11-6 |
| పోస్టేజి | 0-11-3 |
| ఆటలు, బహుమతులు | 5- 0-0 |
| ఇతర ఖర్చులు | 4-14-0 |
| నిలవ | 11- 8-2 |
| మొత్తం | 127- 3-8 |

సెప్టెంబరు 24 నుండి అక్టోబరు 2 వరకు జరిగిన హరిజన నవరాత్రులలో మాకు అనేకవిధముల తోడ్పడి జయప్రదముగా జరిపించిన వారందరకు నా హృదయ...






నకలుమందులను చూచి మోసపోకుడు.
40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము
అమృతాంజనము




తామరమందు
సకలవిధములైన చర్మవ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును






మాతృదులో మోహనరూపం

ఆమె కల్లారాచూచింది. తోడి స్త్రీలు కొంతోమంది, "లోధ్ర" సేవించడం. అలా సేవించిన వారందరికి గర్భాశయ రోగములు నివర్తియైనవి; గుమ్మడిపల్లి లాంటి కుమార్తెనూ కుమారులనూ కన్నారు. అందువల్లనే మాతానులో మోహనరూపం చూస్తూవుంటుందిఆమె.

"లోధ్ర" స్త్రీలకు ...

"లోధ్ర" సర్వత్ర విక్రయం

# యుద్ధంలో జేరితే దేశభక్తి వున్నట్లా?

## ఎకువగా వాదిస్తే కేసుమొథలే చెడిపోతుంది

గాంధీ - వైస్రాయి సంభాషణను గురించి విమర్శిస్తూ అది వెనుకముఖ్యంగా నుండునపుడు అడాటుగవచ్చి పాడిచిపోవుట వంటిదేనని పంజాబు ప్రధాని సర్. సికిందర్ హాయత్ ఖాన్ గారు వ్రాశారు. ఆ విమర్శనకు సమాధానమిస్తూ "హరిజన" పత్రికలో గాంధీగారిలా వ్రాస్తున్నారు.

"నాకున్నూ, వైస్రాయి గారికిన్నీ జరిగిన కలప్పందనలపై హయతుఖాన్ గారు గావించిన విమర్శనలనూ చదివాను. అందుపై మిక్కిలి చింతిస్తున్నాను. హయతుఖాన్ గారు అనిన ప్రకారం నాకునూ వైస్రాయికిని గుట్టుగా సంప్రతింపులు జరుగలేదే? మాకలప్పందనలుగాని, సంప్రతింపులుగాని, అన్నీ బహిరంగముగా జరిగినవే కదా! ఒకవకీలు తనకేసును వాదించడంలో మితిమీరిన ఎడల తనకేసును ఎలాగయితే పోగొట్టుకొనుచున్నాడో అదేవిధంగా సికిందర్ హయతుఖాన్ గారు తనకేసును చెడగొట్టుకున్నాడు.

"సికిందరు హయతుఖాన్ గారు చెప్పినప్రకారము పంజాబులో 100 కి 99 మంది యుద్ధంలో పాల్గొనాలని ఆశేవారట. సికందర్ హయతుఖాన్ గారు నిస్సంశయముగా పంజాబు అసెంబ్లీకి ప్రజాసముదాయముచేత ఎన్నుకోబడ్డ మెంబరే. పంజాబుకు అడ్డులేని ప్రధానమంత్రే.

అయినను ఆయన పంజాబుపై అంతగొప్ప హక్కును స్థాపించుకోవడం పెద్దవిషయమే. నిజమును వెలిబుచ్చితే సికిందర్ హాయత్ ఖాన్ గారి ప్రతిష్టకు ఏమీలోటురాదు. నిజస్థితిలో పంజాబు బ్రిటీషువారికి ఒకగొప్ప సైన్యమును తీసుకొనిపోవుస్థలము. ఈ కారణంవల్ల పంజాబు ఇతర రాష్ట్రాలకన్నా ఎక్కువ దేశాభిమానమైన ప్రదేశమని రూఢిపరచుకోజాలదు.

"ఇంత విశాలమైన మనదేశంలో చాల వృత్తులున్నాయి. అందులో ఒకటి సైన్యంలో చేరడం, ఎవడు బాగా డబ్బు ఇస్తానంటే వాడి ప్రక్క సోల్జరుగా చేరుతారు. బ్రిటీషు వారికి సోల్జర్లను తీసికొనిపోవడానికి పంజాబు అనువైన ప్రదేశం అనేగాని, అంతకన్నా హయతుఖాన్ గారు ఏమీ ఎక్కువగా రూఢిపరచలేరు. జనరలు ఫ్రాంకో తన సైనికులకు బాగుగా ద్రవ్యాన్ని ఇస్తాడు గాబట్టి వారు అతనిపక్షం శ్రద్ధగా యుద్ధంచేస్తారు. అంతేగాని వారు యుద్ధం చేయడం దేశాభిమానంచేతగాదు. మన పంజాబీ సోల్జర్ల విషయమూ అంతే.

"రాజకీయంగా మాట్లాడాలంటే పంజాబులోని నూటికి 99 మంది యుద్ధంలో సహాకారం చూపాలని కోరుతున్నారని సర్. సికిందర్ హాయతు ఖాన్ గారు చెప్పినట్లయితే కాంగ్రెసుకు మెజారిటీగల ఇతర 7 రాష్ట్రాలలో నూటికి 99 మంది యుద్ధసహాకార వ్యతిరేకులని మిక్కిలి గట్టిదంగా చెప్పవచ్చు. అలాంటి వివాదం చేయుటకు వాక్కుంలేదు. యుద్ధంలో పాల్గొనదలచినవారు యుద్ధంలేనివారు దేశభక్తులా, కాదనీ, ప్రకటించవలసిందా తమకు తానే నచ్చడం మంచిదని నా ఉద్దేశ్యం. ఎవరు దేశభక్తులైనదీ, కానిదీ భావి చరిత్రకారుడే నిర్ణయించాలి."

# సరిహద్దు విధానం

## వర్కింగుకమిటీ విమర్శ.

వజీరుస్థానంలో కాంగ్రెసు గుడ్ విల్ మిషన్ ను ప్రచారంచేయు విషయమై భూలాభాయి దేశాయ్, అసఫ్ అలీగార్ల రిపోర్టును బాగుగా పరిశీలించి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు ఈ క్రింది విమర్శను చేసిరి.

"అసఫ్ అలీ, భూలాభాయ్ దేశాయ్ గార్ల రిపోర్టులను కమిటీవారు పరిశీలించిరి. వజీరుస్థానంలో కాంగ్రెసు గుడ్ విల్ మిషనుపై ప్రభుత్వము ఆంక్షపెట్టినందుకు మిక్కిలిగా చింతిస్తున్నాము. రాష్ట్ర పరిపాలనక్రిందనే వుంటున్న బన్నూ పట్టణంలోకి గూడా పోవడం ప్రభుత్వం అడ్డుపెట్టినందుకు కమిటీవారు ఆశ్చర్యపడుచున్నారు. సరిహద్దు ప్రాంతపు జాతులకున్నూ, ఇండియనులకున్నూ స్నేహము పెంపొందడం ప్రభుత్వమువారికి ఇష్టములేదని ఈ కారణంచేత స్పష్టపడుచున్నది.

"ప్రభుత్వమువారు సరిహద్దు విధానాన్ని చక్కబరచడంలో పూర్తిగా విఫలులైనారు. సరిహద్దుప్రాంతపు జాతులకున్నూ, ఇండియనులకున్నూ స్నేహము పెంపొందగలదు.

"దురదృష్టవశాత్తు కాంగ్రెస్ గుడ్ విల్ మిషన్ వజీరుస్థానం చేరలేకపోయింది. కాని ఇరువురకు స్నేహభావం పెంపొందించడానికి అది తగుప్రయత్నంచేయడంలో తీసిపోదని వజీరులకున్నూ, సరిహద్దుప్రాంత జాతులకున్నూ తెలియచేయబడినది."

# క్రొత్త కేరళ కాంగ్రెసు కమిటీ

## ఇటీవల విచారణ ఫలితం.

కాంగ్రెస్ వర్కింగుకమిటీ ఈక్రింది తీర్మానమును గావించినది.

కేరళరాష్ట్ర కాంగ్రెస్ విషయమై డా. సుబ్బరాయన్, వండికెయోలాల్యార్ గార్ల రిపోర్టులను కమిటీవారు పరిశీలించిరి. ఆ రిపోర్టుల ననుసరించి కమిటీవారు ఈక్రింది ముగ్గురిని రాష్ట్ర కమిటీగా ఏర్పాటు చేసిరి.


వండికెయోలాల్యార్, గోవిందమీనన్, గోవిందనాయర్ గార్లు. వీరు ముగ్గురు కలిసిన కమిటీకి కేరళరాష్ట్ర కాంగ్రెసు విషయాలు నిర్ణయించుటకు అధికారంగలదు.


# ఆర్యన్ లీగు కార్యనిర్వాహక వర్గము

అఖిలభారత ఆర్యన్ లీగు 3 రోజులలో కార్యవర్గ సమావేశం 12 తేది ఉదయం ప్రారంభమైంది. దానికి ఘనసామ్ గుప్త అధ్యక్షత వహించెను. హైదరాబాదు సంస్థానంలో నిర్మాణ కార్యక్రమాన్నిగూర్చి చాలాచర్చలు ఆసమావేశములో జరిగినవి.

# డిటెన్యూల మార్పు

ములఘరాగర్ నుండి 20 మంది డిటెన్యూలు డియోలీక్యాంపుకు త్వరలో పంపించబడుదురు, 15 మంది పంజాబీ డిటెన్యూలు ఇటీవల అక్కడ నుండి మార్చబడ్డారు.




డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.



# నవంబరులో విడుదల




ఆటలు
పాటలు

అది విశ్వమోహిని
విశిష్టత

★ లలిత
★ వై. వి. రావు
★ శ్రీధర
★ రాజరత్నం
★ నాగయ్య

మీరందరూ అద్భుతాభి
నయనంతో మనోమో
హనగానంతో మిమ్మల్ని
తృప్తి పరుస్తారు:
సంతృప్తి పరుస్తారు.

★



విశ్వమోహిని పాటలువిని మీరు హాయిహాయి అంటారు-
విశ్వమోహిని నర్తనలు చూచి తన్మయులౌతారు
విశ్వమోహిని కథచూచి ఏమిలోకం అంటారు
విశ్వమోహిని ఆదర్శంచూచి యిదే జీవనసఫలత అంటారు

నర్తన : శ్రీ కుల్ కర్ణి శ్రీనివాస్ బి. ఏ.,

జగత్తు లీలలను చిత్ర
విచిత్రరీతులలో సహజ
ధోరణిలో చూపడమే
జగదీశ్ ఫిలిమ్సువారి
ప్రయత్నం.

ఆ సత్ప్రయత్నం సఫ
లత పొందినదని మీరే
గ్రహిస్తారు.

మ్యూజిక్. రామచంద్ర,రావు
స్టూడియో. న్యూటోన్
ఆర్టు. టి. వి. యస్. శర్మ.

★

వివరాలకు : శ్రీ జగదీశ్ ఫిలిమ్సు, 11, ఆరమ్సురోడ్డు. కీల్‌పాక్, మద్రాసు.

... Zamin Ryot Power Press, 168 Danduvari St. Nellore,